# డాక్టర్ విజయేందర్ రావుకు నివాళి



కొత్తగూడెం, సెప్టెంబరు23(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్లో జరిగినటువంటి ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ విజేందర్ రావు దశదిన కర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించి వారు వైద్య వృత్తిలో ఉండి కొత్తగూడెం ప్రజానీకానికి వైద్య పరంగానే కాకుండా విద్యాపరంగా కూడా అనేక సేవలు అందించారని వారి సేవలను గుర్తు చేసుకుంటూ వారి స్మృతులు మరువలేనివి అని ప్రముఖులు వాఖ్యానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెల.శివకుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ పూల. రవీందర్, వైస్ చైర్మన్ నవతన్, కొత్తగూడెం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పివిన్ మూర్తి, కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ ఈశ్వరయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు బడకల. పుష్పలత, ఉపాధ్యక్షురాలు గంధం.కల్పన, డాన్స్ మాస్టర్ ప్రభురాజ్, జూలూరుపాడు మండల అధ్యక్షులు బుడిపూడి.ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షులు ఇల్లంగి .తిరుపతి తదితర దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు దసరా ఇన్సెంటివ్ ఇవ్వాలి

**హెచ్-142 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె వి రామారావు**




కొత్తగూడెం, సెప్టెంబరు23(కెరటం ప్రతినిధి)

దసరా పండుగను పురస్కరించుకుని విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు 15 రోజుల ఇన్సెంటివ్ ను, జులై నుంచి రావలసిన డిఏను ట్రాన్స్కో, జెన్కో యాజమాన్యలు విడుదల చేయాలని (హెచ్ 142) యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రామారావు డిమాండ్ చేశారు. సోమవారం కేటీపీఎస్ కాంప్లెక్స్ లోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రామారావు మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలలో గతంలో దసరా పండగకు 15 రోజుల ఇన్సెంటివ్ ను విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చే ఆనవాయితీ ఉండేదని కానీ గత యాజమాన్యం ఐదు సంవత్సరాల నుండి ఇన్సెంటివ్ ను నిలిపి వేశారని, ఇప్పుడు నూతనంగా విద్యుత్ యజమాన్యలకు కొత్త సిఎండి లు బాధ్యతలు తీసుకోవటం శుభపరిణామంగా భావిస్తూ ఈసారన్నా విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు దసరా పండుగ పురస్కరించుకొని 15 రోజుల ఇన్సెంటివ్ ను, జులై నుండి రావలసిన డిఏను విడుదల చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ బట్టి విక్రమార్క మల్లు ను, జన్కో ట్రాన్స్కో సీఎం డి రోనాల్డ్ రోస్ లకు లేఖను పంపించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్ శ్రీనివాసచారి,డి సత్యరాజ్ స్టీవెన్,వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, ఎస్ నాగభూషణం, ఎర్రగడ్డ ప్రసాద్, వేణు, తొళ్ళెం కోటేశ్వరరావు, ఉపేందర్, పివి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి





- పేరు మార్పుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్
- మహాసభ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేని, కలెక్టర్ కార్యాలయంలో వినతి



కొత్తగూడెం, సెప్టెంబర్23(కెరటం ప్రతినిధి)

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు యథావిధంగా కొనసాగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా రమేష్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర పోరాటంలో తనదైన పాత్ర పోషించి తెలుగు భాషాభిమానుల అభిమానం చూరగొన్న అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయం నుండి తొలగించడం బాధాకరమన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అటువంటి మహనీయుని పేరును తొలగించే విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన కోరారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో ఏ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని దేశం గర్వించదగ్గ నాయకుడని, హరిజనులు దేవాలయాల ప్రవేశాలకై సమాజంలో వారి పట్ల ఉన్న వివక్షతను రూపు మాపటానికి తీవ్రంగా కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. అటువంటి మహనీయుని పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. సూరవరం ప్రతాపరెడ్డి సేవలు చిరస్మరణీయమని అందులో ఎటువంటి సందేహం లేదు అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టి గౌరవించాలని అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరొకసారి పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్ కుమార్,కోశాధికారి చీమకుర్తి తాతా శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధారా యుగంధర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెండ్యాల ప్రసాద్ రావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ధారా నగేష్, సభ్యత్వ నమోదు కమిటీ చైర్మన్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, దమ్మపేటమండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, మండల అధ్యక్షులు ఉడత వెంకటేశ్వర్లు, చుంచుపల్లి మండల అధ్యక్షులు వారణాసి సురేష్, మణుగూరు మండల అధ్యక్షులు చిత్తలూరి రమేష్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు తెల్లాకుల డైమండ్ రావుజిల్లా, బిక్కుమల్ల సుధాకర్ ,ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి రమేష్, కడివెండి విశ్వనాథ్ గుప్తా, ధారా నరసింహారావు, నరేంద్రుల హేమంత్ ,కంచర్ల రామారావు, పసుమర్తి శ్రీనివాస్, తల్లాడ ఉపేందర్, గునిపాటి సుధాకర్, సహాయ కార్యదర్శి దాచేపల్లి పిచ్చయ్య, వెచ్చా శ్రీరాములు తల్లాడ సాయికుమార్, కోశాధికారి కొదమూరు భాను ప్రకాష్, సాత్విక్, బసవయ్య, వారణాసి బాబు, గణేష్, కొదుమూరి సురేష్, తమ్మిశెట్టి విజయ్, వందనపు వీరభద్రం, డాక్టర్ జి వి రావు, , తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో డాక్టర్ విజేందర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకోవాలి

**లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి**

కొత్తగూడెం, సెప్టెంబరు23(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం క్లబ్ లో జరిగిన డాక్టరు విజేందర్ రావు సంతాప సభలో షేక్ దస్తగిరి పాల్గొని మాట్లాడుతూ.. వారి మృతి పట్ల లయన్స్ క్లబ్ తరుపున సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. డాక్టరు విజేందర్ రావు విద్యా, వైద్య రంగాల్లో నే కాకుండా రోటరి క్లబ్ ద్వారా అనేక విశిష్ఠ సేవలు ఈ ప్రాంత ప్రజల కు అందించారనీ వారి సేవలు కొత్తగూడెంలో చిరస్మరణీయంగా వుండాలంటే భవిష్యత్ తరాల వారికి కూడా చరిత్ర తెలియాలంటే డాక్టర్ విజేందర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని అదీ కూడ స్థానిక ఎంఎల్ఏ సాంబశివరావు ఆధ్వర్యంలో జరగాలని ఎంఎల్ఏకు సూచించారు. ఆ దిశలో లయన్స్ క్లబ్ తరుపున సహకారం వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లగడపాటి రమేష్ మాట్లాడుతూ డాక్టరుగా తన వృత్తిని నిర్వర్తిస్తునే విద్యావేత్తగా వుండి పాఠశాలల్లో సమాజంలో అనేక సేవలు చేశారని.. మానవతమూర్తిగా కొనియాడారు. వైద్య వృత్తిలోనే కాకుండా సామాజిక సేవలో రోటరీ క్లబ్ గవర్నర్ స్థాయికి ఎదిగి మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడం, లింబ్ సెంటర్ ద్వారా ఎంతోమంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ వీల్ చైర్స్ , కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేసిన ఘనత డాక్టర్ విజయేందర్ కి దక్కుతుందన్నారు.



# వెయ్యేళ్లు వర్ధిల్లు నాయకుడా....!!





**ఘనంగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ జన్మదిన వేడుకలు**

కొత్తగూడెం, సెప్టెంబరు23(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష అధ్యక్షతన, ఫిట్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మైన్స్, ఓ.సి.పి, సత్తుపల్లి జేవిఆర్ఓసిపి, కిష్టారం ఓసిపిలలో మరియు డిపార్ట్మెంట్లలో రజాక్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది, అలాగే అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మైన్స్ ఓ.సి.పీ, డిపార్ట్మెంట్లలో కేక్ కట్ చేసి అందరూ ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది, ఏరియా వర్క్ షాప్ నందు కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ ఇవ్వడం జరిగింది, యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఉద్యోగస్తులందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వారి అడుగుజాడల్లో నడుస్తూ రజాక్ ఉద్యోగస్తులకు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ముందుండి సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇటీవల జరిగినటువంటి సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టియుసి యూనియన్ గెలుపునకు కీలక పాత్ర పోషించారని, ఏ ఎన్నికైన వారు ముందుండి గెలిపించడంలో పెద్దన్న పాత్ర వహిస్తారని, అలుపెరుగని యోధుడు, ఎవరికి అవసరం వచ్చినా నీతి నిజాయితీ తో వారు సేవలందిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఇంకా మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి యూనియన్ నాయకుల ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి ఎం.అశోక్, నాయకులు, ఉద్యోగులు, బాబుదిన్, ఖజా పాషా, ఎం.డి.యాకుబుద్దీన్, బింగి గోపాల్, కిరణ్ కుమార్, దుర్గ ప్రసాద్, శ్రీకాంత్ శర్మ, కే. సత్యనారాయణ, శ్రీమన్నారాయణ, లక్పతి, శ్రీనివాస్, లిక్కి చంద్రశేఖర్, టిఆర్ఎస్ రాజు, జీ.వీ.ఎల్ శ్రీనివాస్,ఎస్. కె ఆధార్, వై ఈశ్వరరావు, మేకల గిరిబాబు, ప్రసాద్, రామాచారి, నరేష్, రమేష్, సలిగంటి శ్రీనివాస్, శ్రీహరి, పద్మావతి, వాసంతిక, కనకయ్య, గుమ్మడి మురళి, మనోజ్, మోహన్,గొగ్గేల శ్రీనివాస్, మహమ్మద్ గౌస్, సార సమ్మయ్య, సుధాకర్, కృష్ణ, అప్రెంట్స్ పురుషోత్తం,అఖిల్ అవినాష్, మునవర్, ఉమామహేశ్వరరావు, శ్రీకాంత్, అజార్, నరేష్, శ్రీనివాస్, మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# సింగరేణిపై రాజకీయ జోక్యం తగ్గించాలి

**టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ**

**రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.**



కొత్తగూడెం, సెప్టెంబరు23(కెరటం ప్రతినిధి)

టీబిజీకెఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సాధించిన నికర లాభం రూ.4701కోట్లపై ప్రకటించిన 33% వాటా ఇవ్వాలని అలాగే సింగరేణి పై రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యం తగ్గించాలని అన్ని హెడ్ ఆఫీస్ ముందు రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలియచేయడం జరిగింది. రూ.4701కోట్లు నికర లాభం ప్రకటించి ప్రభుత్వం రూ.2289 కోట్లు సంస్థ డెవలప్ మెంట్ కొరకు అనిచెప్పి పక్కన పెట్టడం 2412 కోట్లలో 33% ఇస్తమానడం ప్రభుత్వ దొంద వైఖరికి నిదర్శనం అన్నారు. 4701కోట్లలో 33%కార్మికులకు రూ.1550కోట్లు పంచగ మిగిలిన 67% రూ.3150కోట్లు సంస్థ డెవలప్ మెంటు కొరకు వాడాలని గతంలో ఎప్పుడూ లేనిది కొత్త వరవడితో కొంత అమౌంట్ పక్కన పెట్టడం దొందా వైఖరితో కొంత అమౌంట్ తీసి పంచడం అనేది కార్మికుల కష్టార్జితాన్ని దోచుకోవడమే అని అలాగే రాజకీయ జోక్యం వల్ల సంస్థ మనగడకు, కార్మికులకు ఇబ్బంది కలుగుతుందని రాజకీయ జోక్యాన్ని తగ్గించలని వెంటనే ప్రకటించిన మొత్తం లాభాలలో నుండి 33% కార్మికులకు వెంటనే డేట్ ప్రకటన చేసి కార్మికుల ఎకౌంటులలో వేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రికగ్నైజ్డ్, రిప్రజెంటేషన్ యూనియన్ నాయకులు కార్మికుల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని యూనియన్ ఎలక్షన్ జరిగి రికగ్నైజ్డ్ రిప్రజెంట్ యూనియన్లుగా 9 నెలలు నుండి ఎన్నికై కార్మికులకు ఇస్తానన్నా హామీలు ఒకటి కూడా ఇప్పటివరకు అమలు చేపించకుండా మరచిన యూనియన్లు కార్మికుల్ని మభ్యపెడుతున్నారు. రూ.4701 కోట్ల రూపాయలు టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ సొంతగా చెప్పిన నికర లాభం కాదని రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సంస్థ గౌరవ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం గారు చెప్పినదేనని అనడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, చుంచుపల్లి మండల మాజీ ఎంపీపీ భదవత్ శాంతి, వార్డు కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు అంబుల వేణుగోపాల్, టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ మెంబర్లు వసికర్ల కిరణ్ కుమార్, కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, సూరజ్, వెంకటేశ్వర్లు, తొగరు రాజశేఖర్, అశోక్, సురేందర్, కుమార్, జైపాల్, రవి వర్మ, సూరజ్, శైలర్, కిరణ్, అరుణ్, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, సాయి, మైన్ ఉద్దీన్ శంకర్ సుందర్, సురేందర్, చంద్రయ్య, నగేష్, షరీఫ్, ఖాజా, శంకర్, సుందర్, ఊసేన్, గౌస్ భాయ్, రాజశేఖర్, సూరి, సూర్యనారాయణ, ప్రకాష్, షణ్ముఖ్ సిద్దు టీబీజీకేఎస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కార్మిక సోదరులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ను అభినందించిన కొత్తగూడెం డీఎస్పీ



కొత్తగూడెం, సెప్టెంబరు23 (కెరటం ప్రతినిధి)

ఇటీవల హైదరాబాదులో జరిగిన వినాయక చవితి నిమర్జనం లో గుర్తు తెలియని వ్యక్తి పెద్ద కత్తితో ప్రజలను భయబంతులకు గురి చేయడంతో అతని వద్ద ఉన్న కత్తిని తీసుకొని అతడిని అదుపులో తీసుకున్న బిక్షమయ్య కానిస్టేబుల్ ను సోమవారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మరియు కొత్తగూడెం మూడవ పట్టణ సిఐ శివప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా బిక్షమయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కొత్తగూడెం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు బిక్షమయ్య కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి నిమర్జన కార్యక్రమంలో భాగంగా హైదరాబాదు నందు వినాయక చవితి నిమర్జన విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి పెద్ద కత్తితో ప్రజల మధ్యకు వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బిక్షమయ్య అతడిని వెంబడించి అతడి వద్ద నుండి కత్తి తీసుకొని, అతడిని అదుపులోకి తీసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. శ్రద్ధతో తన విధి కర్తవ్యాన్ని నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో బిక్షమయ్య మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సీఐ శివప్రసాద్, 2 టౌన్ సిఐ రమేష్,ఎస్సై రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 'బంగారు' క్రీడాకారులు

- **రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో మెరిసిన గూడెం క్రీడాకారులు**
- **అభినందించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం, సెప్టెంబరు23(కెరటం ప్రతినిధి)

ఈనెల 19/09/2024 నుండి 20/09/2024 వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న కొత్తగూడెం క్రీడాకారులు 4 బంగారు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు పతకాలతో సత్కరించి అదేవిధంగా జాతీయస్థాయిలో కూడా మన జిల్లాకు మంచి పేరు తేవాలని అభినందనలు తెలియజేశారు. కొత్తగూడెం కి చెందిన ఏ. వందన డిస్కస్ త్రో, హెపటాదిలిన్ లో రెండు బంగారు పథకాలు, సిహెచ్.వేదశ్రీ కిడ్స్ జావలింగ్ త్రో లో, ట్రయాత్లనులో రెండు బంగారు పతకాలు, జే.దీక్షిత్ షాట్ పుట్ లో బంగారు పతకాలు సాధించడం జరిగింది, పతకాలు సాధించిన క్రీడాకారులను, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ కే.సారంగపాణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రెటరీ మహీధర్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జాతీయ క్రీడాకారులు చుంచుపల్లి మండలం సిపిఐ పార్టీ కౌన్సిల్ మెంబెర్ ఎండి. బాబ్జి, కొత్తగూడెం అథ్లెటిక్స్ కోచ్ దుంపల మల్లికార్జునరావు, సుష్మ భాయ్, జాతీయ క్రీడాకారులు వంశీ,మాన్విత క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

